**PRAKASAM DISTRICT COMMON EXAMINATION BOARD**
**QUARTERLY EXAMINATIONS-OCTOBER-2014**
**GENERAL SCIENCE , Paper – I**
(Physical Sciences)
(Telugu Version)

# Class-10 - Principles of Evaluation - PART-A

| Q.No | Points for Evaluation | Marks allotted | Total Marks |
|---|---|---|---|
| 1. | (1) పదార్థం ఏ ఉష్ణోగ్రత వద్దనైనా మరుగుతుందా?<br>(2) ఏ ఉష్ణోగ్రత వద్దనైనా భాష్పీభవనం జరుగుతుందా?<br>(3) భాష్పీభవనం ఉపరితల ప్రక్రియ అగునా? లేదా సంపూర్ణ ప్రక్రియ అగునా?<br>(4) నీరు ఏ ఉష్ణోగ్రత వద్ద మరుగుతుంది?<br>(5) గాలి తగలడం వల్ల తడి బట్టలు త్వరగా ఆరుతాయి. అంటే $100^0$C ఉష్ణోగ్రతను అందించినట్లా? | Any four points related<br>$4x\frac{1}{2}$ | 2 |
| 2. | (i) అధిక విశిష్టోష్ణం వలన నీరు నెమ్మదిగా వేడెక్కుతుంది. వేసవి కాలంలో బావిలో ఉపరితలంపై ఉన్న నీరు మాత్రమే వేడెక్కి ఆవిరి అవుతుంది.<br>(ii) ఉష్ణం అడుగున ఉన్న నీటికి చేరదు.కనుక బావిలోని నీరు ఒక స్థిర ఉష్ణోగ్రతను కలిగి ఉంటుంది. అందువల్ల వేసవిలో బయటి నీరు వేడిగా ఉన్నప్పటికీ, బావిలోని నీరు చల్లగా ఉంటాయి. | 2x1 | 2 |
| 3. | (1) అనేకమైన దృశా పరికరాలను కనుగొనే అవకాశం ఉండేది కాదు.<br>(2) తలక్రిందులైన ప్రతిబింబాలు ఎందుకు ఏర్పడతాయనే సమస్య అసలు పరిష్కారం అయ్యేది కాదు.<br>(3) వాహనాల హెడ్‌లైట్స్‌లో పరావర్తకాలుగా, రియర్ వ్యూ మిర్రర్స్‌గా ఉపయోగించకుండా ఉండేవాళ్ళం<br>(4) ఇవి లేకుండా దంత వైద్యులు సులభంగా దంతములను పరిశీలించడానికి వీలుండదు<br>(5) సోలార్ కుక్కర్ వంటి పరికరాలు అసలుండేవి కావు. | Any four points related<br>$4x\frac{1}{2}$ | 2 |
| 4. | (i) నీటని గాలిని వేరు చేసే తలం వద్ద కాంతి కిరణం వక్రీభవనం చెందడం వలన చేప దాని అసలు స్థానం కంటే కొంచెం ఎత్తులో కనిపిస్తుంది. దీనిని దృశ్యలోతు అంటారు.<br>(ii) వేటగాడు తుపాకిని చేప యొక్క అసలు స్థానాన్ని కాకుండా దృశ్యలోతు వద్ద ఉన్న చేప ప్రతిబింబానికి గురిపెడతాడు. కనుక నీటిలో ఈదే చేపను తుపాకీతో కాల్చడం కష్టం. | 2x1 | 2 |
| 5. | లోహక్షయమును నివారించడానికి లోహ తలంపై పూతగా<br>(i) పెయింట్‌ను వేయడం (ii) నూనెను పూయడం (iii) గ్రీజును పూయడం<br>(iv) గాల్వనైజింగ్ చేయడం (v) క్రోమియంను పూతగా వేయడం (vi) మిశ్రమ లోహాలను చేయడం | Any four points related<br>$4x\frac{1}{2}$ | 2 |
| 6. | నూనె లేదా క్రొవ్వు పదార్థాలు ఎక్కువ కాలం నిల్వ ఉంచడం ద్వారా ఆక్సీకరణం చెంది వాటి రుచి, వాసన మారి పోతాయి. దీనినే సాధారణంగా ముక్కిపోవడం అంటారు. | 2x1 | 2 |
| 7. | 1) బట్టల సోడాను గాజు, సబ్బులు, కాగితం వంటి పరిశ్రమలలో ఉపయోగిస్తారు.<br>2) బట్టల సోడాను బొరాక్స్ వంటి సోడియం యొక్క సమ్మేళనాల తయారీలో ఉపయోగిస్తారు.<br>3) బట్టల సోడాను గృహ అవసరాలలో వస్తువులను శుభ్రం చేయడానికి ఉపయోగిస్తారు.<br>4) బట్టల సోడాను నీటి యొక్క శాశ్వత కాఠిన్యతను తొలగించడానికి ఉపయోగిస్తారు. | Any four points related<br>$4x\frac{1}{2}$ | 2 |
| 8. | (i) ఆమ్లము మరియు క్షారముల మధ్య చర్య జరిగి లవణము మరియు నీరు ఏర్పడుట తటస్థీకరణం<br>(or) ఆమ్లము + క్షారము → లవణము + నీరు<br>(ii)Ex: $HCl + NaOH \rightarrow NaCl + H_2O$ (or) ఏదైనా సంబంధిత ఉదాహరణ | 2x1 | 2 |
| 9. | ద్రవస్థితిలోని పదార్థం ఘన స్థితిలోకి మారడాన్ని ఘనీభవనం | 1x1 | 1 |
| 10. | $C_3H_8 + 5O_2 \rightarrow 3CO_2 + 4H_2O$ | 1x1 | 1 |
| 11. | ఆక్సీకరణ మరియు క్షయకరణ చర్యలు ఒకే చర్యలో జరుగుతాయి. ఇటువంటి రసాయన చర్యలను ఆక్సీకరణ-క్షయకరణ చర్యలు లేదా రెడాక్స్ చర్యలు అంటారు. | 1x1 | 1 |
| 12. | పియరీ.డి.ఫెర్మాట్ | 1x1 | 1 |
| 13. | ఆమ్లమును నీటికి కలిపినపుడు సజల ఆమ్లము ఏర్పడుతుంది. ఉష్ణం వెలువడును.<br>ఆమ్లమును విలీనం చేయడం ఒక ఉష్ణ మోచక ప్రక్రియ. | $2x\frac{1}{2}$ | 1 |

| | | | |
|---|---|---|---|
| **14.** | ఏ పతన కోణానికైతే వక్రీభవన కోణం $90^{o}$లుగా ఉంటుందో, ఆ పతన కోణం | 1x1 | 1 |
| **15.** | <u>(i) భాష్పీభవనం అనేది ద్రవ ఉపరితలంపై ఆధారపడి ఉంటుందని నిరూపించు ప్రయోగం:</u><br>5మి.లీ.ల స్పిరిట్‌ను ఒక చిన్న ప్లేటులో, మరో 5మి.లీ.ల స్పిరిట్‌ను ఒక పెద్ద ప్లేటులో తీసుకోవాలి. వాటకి మూత ఉంచరాదు. కొద్ది సేపు అలాగే ఉంచండి.<br>(ii) <u>పరిశీలన :</u> పెద్ద ప్లేటులోని స్పిరిట్ ముందుగా ఆవిరి అవుతుంది. చిన్న ప్లేటులో స్పిరిట్ నెమ్మదిగా ఆవిరి అవుతుంది. భాష్పీభవనం ఆ ద్రవ ఉపరితల వైశాల్యం పై ఆధారపడుతుంది. | 2x1=2 | 4 |
| | (i) భాష్పీభవనం పరిసరాలలో ఉన్న గాలిలోని ద్రవ భాష్పంపై ఆధారపడునని నిరూపించే ప్రయోగం:<br>5మి.లీ.ల చొప్పున స్పిరిట్‌ను రెండు చిన్న కప్పులలో తీసుకోవాలి. ఒక కప్పును ఏ.సి.రూములోను, మరో కప్పును మామూలు గదిలో ఉంచాలి. స్పిరిట్ భాష్పీభవనం కావడానికి పట్టే సమయాన్నిలెక్కించండి.<br>(ii)<u>పరిశీలన :</u> మామూలు గదిలో ఉంచిన కప్పులోని స్పిరిట్ ముందుగా ఆవిరి అవుతుంది. భాష్పీభవనం అనేది పరిసరాలలో ఉన్న గాలిలోని ద్రవ భాష్పంపై ఆధారపడి ఉంటుందని తెలుస్తుంది. | 2x1=2 | |
| **16.** | (1) మొదట కెలోరిమీటరులోని రాగి పాత్ర ద్రవ్యరాశి ($m_1$)ని కనుగొనాలి.<br>(2) రాగి పాత్రను సగం వరకు నీటితో నింపి మొత్తం ద్రవ్యరాశి ($m_2$) ను కనుగొనాలి.<br>(3) నీరు మరియు కెలోరిమీటరుల తొలి ఉష్ణోగ్రత ($T_1{}^{o}C$) ను లెక్కించాలి.<br>(4) కొన్ని సీసపు గుండ్లను తీసికొని వాటిని వేడి నీటిలో వేయాలి. ఉష్ణోగ్రత ($T_2{}^{o}C$) ను లెక్కించాలి.<br>(5) సీసపు గుండ్లను త్వరగా కెలోరిమీటరులోకి మార్చాలి. మిశ్రమాన్ని బాగా కదపాలి.<br>(6) తుది ఉష్ణోగ్రత ($T_3{}^{o}C$) ను లెక్కించాలి.<br>(7) పాత్ర, నీరు మరియు సీసపు గుండ్ల మొత్తం ద్రవ్యరాశి ($m_3$) ను కనుగొనాలి.<br>ఉష్ణం $(Q) = m.s.\Delta T$<br>(8)మిశ్రమాల పద్ధతి ప్రకారం :<br>ఘన పదార్థం కోల్పోయిన ఉష్ణం = కెలోరిమీటరు గ్రహించిన ఉష్ణం + నీరు గ్రహించిన ఉష్ణం<br>$(m_3-m_2).S_l.(T_2-T_3) = m_1.S_c.(T_3-T_1) + (m_2-m_1).S_w.(T_3-T_1)$<br>$S_l = \frac{[m_1 S_c+(m_2-m_1)S_w][T_3-T_1]}{(m_3-m_2)(T_2-T_3)}$<br>ఈ విధంగా ఘన పదార్థాల విశిష్టోష్ణాన్ని కనుగొంటారు.<br>ఇక్కడ $S_w$ = 1 cal/gm -$^{o}$C : $S_c$ = 0.095 cal/gm -$^{o}$C | 8 x $\frac{1}{2}$ | 4 |
| **17.** | (పుటాకార దర్పణానికి u ను ధనాత్మకంగా తీసికుంటాము.)<br>(u) = -30cm ; (f) = -20cm; (R) = 2f = 40cm ; (v) = ? ;Formula : $\frac{1}{u}+\frac{1}{v}=\frac{1}{f}$<br>$\frac{1}{v}=\frac{1}{f}-\frac{1}{u}=\frac{1}{-20}-\frac{1}{-30}=\frac{-30+20}{600}=\frac{-10}{600}=\frac{-1}{60} \rightarrow v = -60$ cm | 2x $\frac{1}{2}$ = 1 | 4 |
| | ($H_o$) = 5 cm ; ($H_i$) = ? ఆవర్ధనం (m) = $\frac{H_i}{H_o} = -\frac{v}{u}$<br>$\rightarrow \frac{H_i}{5} = -\frac{-60}{-30} \rightarrow H_i = -10$ cm<br>ఋణాత్మక గుర్తు ప్రతిబింబం తలక్రిందులుగా ఉన్నట్లు తెలియజేస్తుంది. | 2x $\frac{1}{2}$ = 1 | |
| | <u>**ప్రతిబింబం ధర్మాలు:**</u> వస్తువును "F" మరియు "C" మధ్యన ఉంచారు.<br>(i) "C" కి ఆవల ఏర్పడుతుంది. (60 cm ల దూరంలో)<br>(ii) పెద్దదైన ప్రతిబింబం ఏర్పడుతుంది. (ప్రతిబింబం పరిమాణం 10 cm.)<br>(iii) ప్రతిబింబం తలక్రిందులైనది. (iv) ప్రతిబింబం నిజమైనది. మరియు తెరపై పట్టుకోదగినది. | 4x $\frac{1}{2}$ = 2 | |
| **18.** | ఒక స్థూపాకార గాజు పాత్ర (ఒక లీటరు) ను తీసికోవాలి.<br>ఆ పాత్ర అడుగు భాగంలో ఒక నాణాన్ని ఉంచాలి.<br>బీకరు ప్రక్క భాగం నుండి చూస్తే నాణెం ప్రతిబింబం నీటి ఉపరితలంపై కనబడే వరకూ నీరు పోయాలి.<br>దీనికి కారణం సంపూర్ణాంతర పరావర్తనం. | 4x $\frac{1}{2}$ = 2 | 4 |
| | కాంతి కిరణం సాంద్రతర యానకం నుండి విరళ యానకం లోనికి ప్రయాణించేటపుడు,<br>పతన కోణం సందిగ్ధ కోణం కంటే ఎక్కువైన సందర్భంలో సంపూర్ణాంతర పరావర్తనం జరుగుతుంది. | 1 | |
| |  | 1 | |

| | | | |
|---|---|---|---|
| **19.** | రసాయన చర్యలు నాలుగు రకాలు. అవి **1)** రసాయన సంయోగము **2)** రసాయన వియోగము **3)** రసాయన స్థానభ్రంశము **4)** రసాయన ద్వంద్వ వియోగం | | |
| | రెండు లేదా అంత కంటే ఎక్కువ పదార్థాలు కలిసి క్రొత్త పదార్థాన్ని ఏర్పరచడం రసాయన సంయోగము<br>Ex: $S + O_2 \rightarrow SO_2$ (or) ఏదైనా సంబంధిత ఉదాహరణ | $2x\frac{1}{2} = 1$ | |
| | ఒక రసాయన పదార్థం రెండు లేదా అంత కంటే ఎక్కువ పదార్థాలుగా విడిపోవడం రసాయన వియోగం<br>Ex: $2H_2O \rightarrow 2H_2 + O_2$ (or) ఏదైనా సంబంధిత ఉదాహరణ | $2x\frac{1}{2} = 1$ | |
| | ఒక మూలకం,మరో మూలకాన్ని దాని సమ్మేళనం నుండి స్థానభ్రంశం చెందించడం రసాయన స్థానభ్రంశం<br>Ex: $Zn + 2HCl \rightarrow ZnCl_2 + H_2$ (or) ఏదైనా సంబంధిత ఉదాహరణ | $2x\frac{1}{2} = 1$ | 4 |
| | రసాయన ద్వంద్వ వియోగ చర్యలో క్రియా జనకాలు వాటి ప్రాతిపదికలను లేదా మూలకాలను పరస్పరం మార్చుకుని రెండు క్రొత్త పదార్థాలను ఏర్పరుస్తాయి.<br>Ex: $Pb(NO_3)_2 + 2KI \rightarrow PbI_2 + 2KNO_3$ (or) ఏదైనా సంబంధిత ఉదాహరణ | $2x\frac{1}{2} = 1$ | |
| **20.** | $Zn + 2HCl \rightarrow ZnCl_2 + H_2$<br>65 gm 2gm | $2x\frac{1}{2} = 1$ | 4 |
| | 2గ్రాముల హైడ్రోజన్‌ను పొందాలంటే కావలసిన జింక్ పరిమాణం = 65gm<br>20గ్రాముల హైడ్రోజన్‌ను పొందాలంటే కావలసిన జింక్ పరిమాణం $= \frac{20}{2}$ x 65gm<br>= 10x65gm = 650 gm. | 3x1=3 | |
| **21.** | (i) రక్తము.<br>(ii) నిమ్మరసం, బత్తాయి రసం, పాలు.<br>(iii) $NaHCO_3$ ద్రావణం.<br>(iv) $Na_2CO_3$ ద్రావణం, $NaHCO_3$ ద్రావణం. | 4x1=4 | 4 |
| **22.** | (i) జీవరాశులన్నీ $P^H$ యొక్క అతి స్వల్ప మార్పులకు మాత్రమే లోబడి తట్టుకొని జీవిస్తాయి.<br>(ii) నోటిలో $P^H$ విలువ **5.5** కన్నా తక్కువ ఉంటే దంతాలు పాడవుతాయి.<br>(iii) మన ఉదరంలో గ్యాస్ట్రిక్ రసం యొక్క $P^H$ విలువ ఆహారం జీర్ణమవడంలో తోడ్పడును.<br>(iv) మొక్కల పెరుగుదల సక్రమంగా ఉండాలంటే మట్టి $P^H$ నిర్ణీత స్థాయిలో ఉండాలి. | 4x1=4 | 4 |
| **23.** | పుటాకార దర్పణం యొక్క వక్రతా కేంద్రం వద్ద వస్తువును ఉంచినపుడు ప్రతిబింబం ఏర్పడుటను తెలిపే కిరణ చిత్రం:   | Heading 1<br>$1x2=2\frac{1}{2}$ | 5 |
| | **ప్రతిబింబం ధర్మాలు:** (i) నిజ ప్రతిబింబం (ii) తలక్రిందులైన ప్రతిబింబం<br>(iii) ప్రతిబింబం పరిమాణం వస్తువు యొక్క పరిమాణంతో సమానం. | $3x\frac{1}{2}=1\frac{1}{2}$ | |
| **24** |     | 2x2=4<br>Parts 1 | 5 |

Prepared by : **V.NAGA MURTHY - 9441786635**
Contact at : **nagamurthysir@gmail.com**
Visit at : **nagamurthy.weebly.com**

# KEY SHEET - PART-B

| Sl No. | Ans. | Sl No. | Ans. | Sl No. | Ans. |
|---|---|---|---|---|---|
| **1** | D | **11** | A | **21** | స్థిరము |
| **2** | C | **12** | C | **22** | 106 |
| **3** | B | **13** | A | **23** | $\frac{v}{u}$ |
| **4** | A | **14** | B | **24** | ఎరుపు |
| **5** | A | **15** | C | **25** | $2 \times 10^8$ m/s |
| **6** | B | **16** | D | **26** | C |
| **7** | C | **17** | D | **27** | D |
| **8** | D | **18** | C | **28** | F |
| **9** | B | **19** | B | **29** | B |
| **10** | D | **20** | A | **30** | A |

Prepared by : **V.NAGA MURTHY - 9441786635**
Contact at : **nagamurthysir@gmail.com**
Visit at : **nagamurthy.weebly.com**